

'అంగన్‌వాడీ'ల నూతన సంవత్సర వేడుకలు 2

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 01 జనవరి, 2026 | పేజీలు :06



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా నాణ్యమైన,మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు తదితర అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషెంట్, అవుట్ పేషెంట్ సేవలు, ఇతర వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో కల్పించిన మౌలిక వసతులపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందేలా అన్ని స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య కళాశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించడం

తరువాయి 2లో...



# బెంగాల్ తరువాత తెలంగాణే లక్ష్యం

### కాంగ్రెస్ ముక్త భారత్‌ను సంపూర్ణం చేస్తాం
### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి మొత్తం తెలంగాణపైనే సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో ‘‘కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామని చెప్పారు. కరీంనగర్ లో బుధవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందన్నారు. బెంగాల్ లో బీజేపీ కార్యకర్తల ఇండ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా బెంగాల్ ప్రభుత్వంపై పోరాటాలు చేస్తూ వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా త్వరలోనే తెలంగాణలో కేంద్రీకృతం చేయబోతోందని, బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.



2

# విద్యార్థులతో పోలీస్ పాఠశాల

### జగిత్యాల టౌన్ ఇన్స్‌పెక్టర్ పి.కరుణాకర్




# విద్య సమాజ పురోగతికి ఉపయోగం

### ట్రినిటి విద్యాసంస్థల డైరెక్టర్ దాసరి మమతారెడ్డి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** విద్య సమాజ పురోగతికి ఉపయోగపడుతుందని ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ దాసరి మమతారెడ్డి అన్నారు. శనివారం రోజున చందపల్లి గ్రామంలో ట్రినిటీ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) కార్యక్రమం భాగంగా, నూతన సంవత్సర సందర్భంగా న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా "ఈచ్ వన్ – టీచ్ వన్" అనే సామాజిక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కనీస విద్యా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ డా.దాసరి మమతా రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఈచ్ వన్ – టీచ్ వన్ అనేది అత్యంత మంచి ఆలోచన అని, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ కనీస విద్యా జ్ఞానం అందించవచ్చనీ,

తరువాయి 2లో

## నేల ఆరోగ్యం, సారవంతంపై విద్యార్థులకు అవగాహన




**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి కె.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పిఎంశ్రీ పథకంలో భాగంగా ఎలగందల్‌లోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మట్టి ఆరోగ్యం, మట్టి సారవంతం, మట్టి నమూనాల సేకరణ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మట్టి ఆరోగ్యం పరిరక్షణ ద్వారా పంటల దిగుబడి పెరుగుతుందని, శాస్త్రీయ పద్ధతిలో మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయడం ద్వారా సరైన ఎరువుల వినియోగం సాధ్యమవుతుందని వివరించారు. మట్టి నమూ నా ఎలా తీయాలో ప్రత్యక్షంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పి.శ్రీలక్ష్మి, శ్రీనివాస్, భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు పి.రాజేంద్ర ప్రసాద్, బి.స్రవంతితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య సమాజ పురోగతికి ఉపయోగం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి వ్యక్తి తాను నేర్చుకున్న విద్యను మరొకరికి బోధిస్తే సమాజంలో అక్షరాస్యత స్థాయి మరింత పెరుగుతుంది” అని అన్నారు. విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే కాకుండా సమాజ పురోగతికి కూడా బలమైన పునాది అని ఆమె పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని సామాజిక బాధ్యతతో ప్రారంభించాలని, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వేసిన నాటకం అందరిని ఆకట్టుకొన్నది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.నీతా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఎం. రాంచందర్,అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సమాజంపై బాధ్యత మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## మాస్టర్‌మైండ్ చిన్నారుల ర్యాలీ




**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** సాంకేతికత వృద్ధి చెందిందని యువత, ప్రజలు అవసరలకు అనుగుణంగా ఇంటర్నెట్ ఉపయోగించాలని, సైబర్ నేరస్థులపై జాగ్రత్తగా ఉండాలని, అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎల్లారెడ్డిపేట మండల మాస్టర్ మైండ్ ప్రిన్సిపల్ లవీన్ అన్నారు. బుధవారం స్కూల్ నుండి మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ మీదుగా పాతబస్టాండ్ వరకు చిన్నారులు ప్లకార్డులతో అవగాహన ర్యాలీ తీశారు. అనంతరం మాట్లాడారు. కొత్త సంవత్సరంలో కాలమానం తప్ప మార్పు ఏమి ఉండదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పోలీస్ పాఠశాల

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డి.రఘు చందర్ సూచనలతో జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి కరుణాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో పోలీస్ పాఠశాల అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ తెలిపారు. విద్యార్థులతో పోలీస్ పాఠశాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణం వాణి నగర్ లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 150 మంది విద్యార్థులతో పోలీస్ పాఠశాల అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ గురించి విద్యార్థులకు వివరించామన్నారు. అలాగే ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు (గంజాయి) వాటి వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరిస్తూ వాటి బారిన పడకుండా ఎలా జాగ్రత్తపడాలో విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని, అలాగే సైబర్ నేరస్థులు ఎలా మోసం చేస్తారో తెలుపుతూ వారి బారిన పడకుండా ఎలా జాగ్రత్తపడాలో కూడా విద్యార్థులకు వివరించామని సీఐ కరుణాకర్ తెలిపారు. విద్యార్థులతో పోలీస్ పాఠశాల గొప్ప కార్యక్రమం అని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు, సైబర్ నేరాల సంబంధించిన వాటి గురించి తగు జాగ్రత్తలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని తద్వారా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా తగు జాగ్రత్తలు తీసుకుంటారని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ బి.మల్లేష్, పోలీస్ సిబ్బంది, పాఠశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడిగా తిరుపతి గౌడ్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** నూతన సర్పంచ్‌ల ఐక్యతకు ప్రతీకగా సర్పంచ్‌ల ఫోరం కమిటీని ఏర్పాటు చేయగా గొల్లపల్లి కమిటీ మండల అధ్యక్షుడిగా చిల్వాకోడూర్ గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్‌ను బుధవారం మండలంలోని సర్పంచ్‌లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మపురిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఎన్నికైన సర్పంచ్‌లు హాజరై మండల సమగ్ర అభివృద్ధి గ్రామాల పురోభివృద్ధి ప్రజల సంక్షేమం మంచి పరిపాలన సాధ్యమయ్యే విధంగా సమిష్టి కృషిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫోరం సభ్యులు తెలిపారు.ఫోరం అధ్యక్షుగా ఎన్నికైన తిరుపతి గౌడ్‌ను మంత్రి లక్ష్మ ణ్ కుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ ముందుగా నన్ను చిల్వాకోడూర్ గ్రామ సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అండదండలతో మండలంలోని నాతోటి సర్పంచ్‌ల సహకారంతో ఈరోజు నేను మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగిందని అన్నారు. నాపై నమ్మకంతో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందున బాధ్యత మరింత పెరిగిందని అందరి సహకారంతో మండల పరిధిలోని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. నా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ రాబోవు రోజుల్లో సర్పంచ్‌లకు ఉన్నటువంటి సమస్యలను మంత్రి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలోని ప్రజలంతా ఈ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, బాగుండాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో మరింత బలోపేతం కావడం కోసం సిపిఐ శ్రేణులు అహర్నిశలు కృషి చేస్తారని ఆశిస్తూ జిల్లా ప్రజలతో పాటు సిపిఐ శ్రేణులకు పంజాల శ్రీనివాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి




**ప్రజాపక్షం/కరీంనగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు, యువకులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త ఏడాది, కొత్త ఆశయాలు, కొత్త లక్ష్యాలతో, కొత్త ఉత్సాహంతో ఈ యేడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.

## నట్టల నివారణ మందులతో జీవాలకు ఆరోగ్యం



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** నట్టల కారణంగా గొర్రెలు, మేకలకు ఎదురయ్యే నష్టాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తోందని పశువైద్యాధికారి రామకృష్ణ తెలిపారు. కొత్తపల్లి గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్‌కు నూతనంగా ఎన్నికైన ప్రమోటర్ చిగుర్ల శ్రీనివాస్ అధ్యక్షతన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ ఇన్సులిన్ మందులు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా పశువైద్యాధికారి రామకృష్ణ మాట్లాడుతూ నట్టల నివారణ చర్యలతో జీవాలు ఆరోగ్యంగా ఉండడమే కాక పెరుగుదల ఆశించిన స్థాయిలో ఉంటుందని తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడు మేకల పోచమల్లు, ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్, కోశాధికారి గుంటి రాజమల్లు, డైరెక్టర్లు పెద్ది విక్రం, కేంచ మల్లేశం, ఒగ్గరి జగన్, పశువైద్య సిబ్బంది శ్రీనివాస్, పరశురాం, కవిత, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

అభినందనీయమని పేర్కొంటూ విద్యార్థులు,అధ్యాపకులను అభినందించారు. రానున్న రోజుల్లో కూడా మెరుగైన బోధన అందిస్తూ ఇలాంటి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాల పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామీణ ప్రజల కోసం వారి నివాస ప్రాంతాల్లోనే క్షయ వ్యాధిని గుర్తించే పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు క్షయ వ్యాధి నిర్ధారణలో ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, వేగంగా చికిత్స ప్రారంభించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్‌సింగ్ సరోజ, సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ‘అంగన్‌వాడీ’ల నూతన సంవత్సర వేడుకలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలోని రామగుండం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ప్రాజెక్టు సీడీపీవో అలేఖ్య పటేల్, అంతర్గాం సెక్టార్ పర్యవేక్షకురాలు అంజలి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ముందుగా సెక్టార్ పరిధిలోని ఆయా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మూర్మూర్ ఆదర్శ అంగన్వాడీ కేంద్రం ఉపాధ్యాయురాలు పెండ్యాల విమల, పలువురు టీచర్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామంలోని మల్లమ్మ ఆరోగ్యంతో మరణించగా వారి పార్థీవదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి, పారుపెల్లి గ్రామంలో బొడ రాములు ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి ముత్తారం గ్రామంలో పోతరాజు మూత్తమ్మ, అమ్ము లక్ష్మీ , ఉమ్మల్ల ఓదెలు, ఒడెడ్ గ్రామంలో శ్రీపతి మల్లయ్యలు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులున్నారు.

## ఘనంగా పదవీ విరమణ



**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండల కేంద్రంలోని పిఎంశ్రీ ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.ఉదయలక్ష్మి పదవీ విరమణ కార్యక్రమాన్ని బుధవారం భావోద్వేగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా హాజరైన ఎంపీడీవో శ్రీలేఖ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉదయలక్ష్మి ఎంతో నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ టి. శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట మండల ఎంఈఓ కృష్ణహరి, వీర్నపల్లి సర్పంచ్ జోత్స్న అరుణ్ కుమార్, ఉపసర్పంచ్ నరేష్, సెసె డైరెక్టర్ మల్లేశం, ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లక్ష్మ ణ్, ఎఎపీసీ చైర్మన్ స్వర్ణలతతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు రజిత, ప్రవీణ, మౌనిక, మనోజ్, గంగ, శ్రీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి గణిత పరీక్షలో విద్యార్థికి మొదటి ర్యాంకు

**ప్రజాపక్షం/ఖానాపూర్:**తెలంగాణ మ్యాథ మెటిక్స్ ఫోరం నిర్మల్ జిల్లా కేంద్రంలో బుధ వారం నిర్వహించిన మ్యాథమెటిక్స్ జిల్లా స్థాయి 10వ తరగతి గణిత పరీక్షలో ఖానా పూర్ మండల మస్కాపూర్ గ్రామ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగ తి విద్యార్థి డి.యశ్వంత్ ప్రతిభ కనబరిచి జి ల్లా స్థాయి ప్రథమ ర్యాంకును సాధించాడు అని గణిత ఉపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న విద్యార్థి యశ్వంత్ కు అవార్డును అందజేశారు.అదే విధంగా వి ద్యార్థిని ఉత్తమంగా తీర్చిదిద్దినగైడ్ గణిత ఉ పాధ్యాయులు జాడి శ్రీనివాస్,ఫరాజ్ని డిఇ ఓఅభినందించారు.విద్యార్థివిజయంతోఉ పాధ్యాయులకృషిప్రశంసనీయమనితెలిపా రు.

# జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లా ప్రజలందరికీ,జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ అభి లాష అభినవ్ నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.నూతన సంవ త్సరం 2026 జిల్లా ప్రజల జీవితాల్లో శాంతి,సుఖసంతోషాలు,ఆరోగ్యం,అభి వృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.గత ఏడాదిలో జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలులో అధికారులు అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు.ప్రజల సహకారం,అధికారుల సమన్వ యంతో జిల్లా వ్యవసాయం,విద్య,వైద్యం,మౌలిక వస తులు,సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిం చిందని తెలిపారు.రాబోయే సంవ త్సరంలో ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయిలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు.అలాగే ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించి,జిల్లాను అన్ని రంగాల్లో ముందువరుసలో నిలి పేలా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాం క్షలు తెలియజేస్తూ,2026 సంవత్సరం జిల్లాకు మరింత అభివృద్ధి,సమృద్ధిని తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు.

# గిన్నిస్ రికార్డు నృత్యంలో ఆకట్టుకున్న సాన్వి ప్రదర్శన

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ జిల్లా కేంద్రంలోని రోహిదాస్ ర జిత దంపతుల కుమార్తె సాన్వి(జే.వి.ఎన్.ఆర్ స్కూల్ నిర్మల్ )హైద రాబాద్లోని భారత ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచి పూడి కళావైభవం కార్యక్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకుని అలరించింది.ఒకేసారి వేలాది మంది కళాకారులతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ రికార్డు సాధించడంతో నిర్వాహకులు విద్యార్థిని సాన్వి కి గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ తో పాటు ప్రత్యేక బహు మతిని అందజేశారు.ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు నృత్యంలో పాల్గొన్నఈ చిన్నారి సాన్విని పులువురు అభినందించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం



**ప్రజాపక్షం/నర్సాపూర్(జి):**ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశానుసారం, నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం గొల్ల మాడ గ్రామంలో బుధవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియదర్శిని ఉడాన్ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కుంటాల మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ నేరటి గంగామణి ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సిహెచ్ దుర్గ భవాని అధ్యోత వహిం చారు.ఈ సందర్భంగా దుర్గ భవాని మాట్లాడుతూ,మహి ళల ఆరోగ్యం,పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో భాగంగా బడుగు,బలహీన వర్గాల మహిళలకు ప్రతి నెలా ఉచితంగా నాప్కిన్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని ఆమె పేర్కొ న్నారు.అనంతరం,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎలా ఎగురవే యాలి,ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను ఎలా తీసుకెళ్లాలి అనే అంశాలపై కార్యకర్తలకు కీలక సందేశాన్ని ఇచ్చారు.గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసి,రాబోయే ఎన్నికల్లో భారీ విజయం సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మైముదా,పార్టీ కార్య కర్తలు నేరేడు స్వప్న,సోనీ,కాసారపు రోజా,ఇతర మహిళా నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముస్సిపల్ ఓట్లలో ద్వంద్వ ఓటులను తొలగించాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల ధ్వందా ఓటు హక్కు కలిగి ఉన్న వారిని ఓటరు లిస్టు నుండి తొలగిం చాలనిన బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సరైన ఓటు హక్కు కలిగి ఉండాలని,గత ఎన్నికల్లో ద్వంద ఓటు వైఖరితో మున్సిపాలిటీలో అవినీతి జరిగిందని ఓటర్ లిస్టు సరిగా ఉండాలని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రం అందజే శారు.మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధిక సీట్లతో గెలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీని వాస్,అంకం మహేందర్,ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్,బిజెపి పార్టీ నాయకులు,కొండవేటి రమేష్,అనిల్ రావ్,దాసరి శ్రీనివాస్,బొప్పారపు సత్యవతి,బత్తుల నారా యణ,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్ళ స్థలాలకు వినతి పత్రం అందజేత



**ప్రజాపక్షం/నేరడిగొండ:**మండలంలోని పాత్రికేయులకు ఇళ్లస్థలాల మంజూరకై బుధ వారం నూతనంగా ఎన్నికైన సర్పంచులతో కలిసి మండల తహసిల్దార్‌కి మండల పాత్రి కేయులు వినతి పత్రం అందజేశారు.సంద ర్భంగా మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా పాత్రికేయుల సమస్యల పరిష్కారానికై దశల వారీగా అధికారులకు విన్నవించిన ఇప్పటి వరకు ఇళ్ల స్థలాల లేక అవస్థలు పడుతున్నా మని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికా రులు ప్రభుత్వం ఆలోచించి పాత్రికేయుల కు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాల ని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పోలీసు కమిషనర్



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**మన నూతన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముందుగా శాంతి భద్రతలు అనేవి చాలా ముఖ్యమైనవి. మన రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి అలజడులు అశాంతి లేకుండా ఉన్నప్పుడే, మన రాష్ట్రానికి పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు వచ్చి మన రాష్ట్రం బంగారు తెలంగాణగా అభివృద్ధి చెందుతుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. కావున ప్రజలందరు శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలి. అలాంటి సమయంలోనే ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ మరింత దృఢంగా బలపడి ప్రజలకు పోలీసులకు మంచి సత్సంబంధాలు ఏర్పడుతాయి. చట్టానికి అనుగుణంగా ఉండేవారికి ఫ్రెండ్లీ పోలీసు, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. కాబట్టి రాబోయే నూతన సంవత్సరం 2026 సందర్భంగా ప్రజలందరు ఎలాంటి అభద్రతా భావం లేకుండా సుఖ శాంతులతో ఉండాలని నిజామాబాద్ ప్రజలందరికి పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నాము.

# అర్బన్ ప్రింట్ జర్నలిస్టుల ఐక్యతను చాటిన ప్రెస్‌క్లబ్ ఎన్నికలు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్ని కలలో ఉపాధ్యక్షుడు ఆర్గనైజ్ సెక్రెటరీ, రెండు ఈసిలను గెలిపించు కుని అర్బన్ ప్రింట్ జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనమని నిజామాబాద్ అర్బన్ ప్రింట్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు రాజు అన్నారు. బుదవారం స్తానిక ఆర్ పెన్షనర్స్, ఉద్యోగుల భవన్‌లో నిజామాబాద్ ప్రింట్ మీడియా జర్నలిస్టు యూనియన్ల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్బంగా నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ మంగళవారం జరి గిన ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా సతీష్, ఆర్గనైజ్ సెక్రెటరీగా రాజు బంగారు, ఈసి మెంబర్లుగా సితార కృష్ణ, కొత్తూరు సుదర్శన్‌లు, ఆల్ పెన్సనర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కె.ఎల్ నారాయణ, పెన్షనర్లు ఎంపికైన వీరిని సన్మానించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ సభ్యులు విద్యాసాగర్, అర్బన్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా పంచరెడ్డి శ్రీకాంత్




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా పంచరెడ్డి శ్రీకాంత్ అత్యధిక మెజార్టీతో పూర్వ అధ్యక్షులు రామకృష్ణపై విజయం సాధించారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నూతనంగా ఎంపికైన అధ్యక్ష, కార్యదర్శులకు నియామక పత్రాలను సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన పంచరెడ్డి శ్రీకాంత్ మాట్లాడుతూ జర్నలిస్టు సంక్షేమానికి పాటుపడతానని నిజామాబాద్ జర్నలిస్టుల చిరకాల వాంఛగా ఉండిపోయిన జర్నలిస్టుల ప్లాట్ల విషయాన్ని, సంక్షేమాన్ని మొదటి ప్రాదాన్యత ఇస్తు అందరిని కలుపుకొని జర్నలిస్టుల సమష్టి నిర్ణయం మేరకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు రామకృష్ణ, శేఖర్, గణేష్, నరసింహచారి, చంద్రశేఖర్, దయానంద్, కొక్కుల రవికుమార్, నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల స్థలాలను కబ్జా చేస్తే ఊరుకోం



సర్పంచ్ కందగట్ల రాంచందర్

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రభుత్వ స్థలాలను ఎవరూ కబ్జా చేసినా సహించేది లేదని, అటువంటి వారిపై పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచి కందగట్ల రాంచందర్ హెచ్చరించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదిలో గల వీక్లీ మార్కెట్‌లో చేపలు అమ్మే స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా అక్రమంగా హద్దులు పాతారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచి రాంచందర్, పంచాయతీ సెక్రెటరీతో కలిసి క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలించారు. గతంలోనే ఈ స్థలం పంచాయతీకి చెందినదిగా అధికారులు నిర్ధారించారని, అయినప్పటికీ మళ్లీ హద్దులు పాతడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. పంచాయతీరాజ్ ట్టం 2018ప్రకారం ఆక్రమణదారులపై కేసులు నమోదు చేసి స్థలాలను స్వాధీనం చేసుకుంటామని, ప్రజల అవసరాల కోసం కేటాయించిన స్థలాలను కాపాడటం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మచ్చూరి గంగాధర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# వరినాట్లు వేసిన యుపి కూలీలు



**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో యూపీ నుంచి వచ్చిన కూలీలు వరినాట్లు వేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో పొలాలలో వరినాట్లు వేయడానికి ఇక్కడ కూలీలు కరువు అవ్వడంతో కొందరు వరినాట్లు వేయడానికి వలసకూలీలు యూపీ నుంచి వచ్చి వరినాట్లు వేస్తున్నారు. అలాగే వరిధాన్యం కూతకొచ్చే సమయంలో కూడా వారు ఇక్కడికి వచ్చి హామాలీ పని చేస్తున్నారు. వలస కూలీలు లేనిదే ఇక్కడ రైతులు పండిస్తున్న పంటలకు పనిచేసే వారు కరువవుతున్నారు. మోర్తాడ్ మండలంలోని గ్రామాలలో వరినాటు వేయడానికి యూపీ, నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి వరినాట్లు వేసే వలస కూలీలపై ఇక్కడి రైతులు ఎక్కువ శాతం ఆధారపడి ఉంటున్నారు. వలస కూలీలు వరినాటు వేయడానికి ఉదయం ఆరు గంటల నుంచి పొలానికి వస్తున్నారని వలస కూలీల వల్ల పొలం పనులు తొందర తొందరగా అయిపోతున్నాయని స్థానిక ప్రజలు తెలిపారు.

## బస్ స్టాప్ బోర్డులు ఏర్పాటు

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం శివారులోని డబల్ బెడ్ రూమ్ లు అదేవిధంగా వడ్డరకాల నీల వద్ద బుధవారం గ్రామ సర్పంచ్ బద్దం గోపి ఆధ్వర్యంలో బస్టాప్ బోర్డులను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రధాన రహదారి గుంతలను పూడ్చి వేయించారు. అనంతరం వడ్డెర కాలనీ లోని ప్రభుత్వ పాఠశాలను సర్పంచ్ గోపి సందర్శించి విద్యార్థుల చదువుతోపాటు పాఠశాల లోని వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సర్పంచ్ గోపి మాట్లాడుతూ గ్రామ ప్రజలు, పాలకవర్గం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్ వార్డు సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్ , సేవాదళ్ మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనక దినేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్ , దాసరి మోహన్, పిట్టల వెంకటేష్, గడసంద పరమేశ్, బాస సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో మందులు అందక నష్టపోతున్నారు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రతి ఏటా డిసెంబర్ మొదటి వారంలో పాడి రైతులకు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో అందించే నట్టల నివారణ మందులు సకాలంలో అందకపోవడంతో పాడి రైతులు ప్రధానంగా యాదవ కులస్తులు నష్టపోతున్నారు. ఇలా డిసెంబర్ చివరి వారంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు అందించడంతో మొదటి వారంలోనే వేసే మందులు చివరి వారంలో అందించడంతో ప్రైవేట్ మెడికల్ లో మందులు కొనుగోలు చేయడంతో ఒక్కో రైతు సుమారు 5000 రూపాయల వరకు నష్టపోతున్నారని పశు వైద్యశాఖ అధికారులు గుర్తించి ఇబ్బందులు లేకుండా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. కాగా నష్టపోవడానికి పశువైద్యాధికారులే ప్రధాన కారణంగా తెలుస్తుంది.

## రైతులకు సకాలంలో సేవలు అందించాలి

ప్రజాపక్షం/మల్లాపూర్ : పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పశువైద్య శిబిరాలను పాడి రైతులకు సకాలంలో అందించాలని రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రాఘవపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో పాల్గొని గొర్ల మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నరసయ్య బిఆర్ఎస్ నాయకులు బైరి రవికుమార్, రాజ్ కుమార్ ,రాకేష్ ,సురేష్ ,స్వామి, రషీద్, యాదవ సంఘం సభ్యులు ఉన్నారు.

# మంగల్‌పహాడ్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

### 59రకాల వంటకాలతో అలరించిన విద్యార్థులు



**ప్రజాపక్షం/ఎడపల్లి :** సంక్రాంతి పండుగ సంబరాలు పాఠశాలల్లో ముందే మొదలయ్యాయి. ఎడపల్లి మండలంలోని మంగల్‌పహాడ్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి చేపూరి వీణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సొంతంగా తయారు చేసిన సుమారు 59రకాల సంప్రదాయ వంటకాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాఠశాల టీచర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థులు చేసిన వంటకాలను రుచి చూసి వారి నైపుణ్యాన్ని అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని సర్పంచి పేర్కొన్నారు. ఫుడ్ ఫెస్టివల్ అనంతరం సర్పంచి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బాబన్న, హెచ్ఎం వినోద, గ్రామ కార్యదర్శి రాం రెడ్డి, గ్రామ పెద్దలు చేపూరి శ్రీనివాస్ గౌడ్, కుంట శ్రీనివాస్, ఉపాధ్యాయులు కంచిపురం శివ రాజన్, నాగమణి, కేజీయా విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు

**ప్రజాపక్షం/నిజామాబాద్:** గ్రామానికి చెందిన భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని 18 డివిజన్ కార్పోరేటర్, స్థానిక ప్రజలు మాజీ కార్పోరేటర్ యమునా అనిల్ కోరారు. బుధవారం సీపీ సాయిచైతన్య, మున్సిపల్ కమీషనర్ దిలీప్‌కుమార్‌కు వినతి అందజేసి సోమవారం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా అనిల్, రవి, శ్రీనివాస్, మోహన్, మల్లేష్ మాట్లాడుతూ 18 వ డివిజన్ ముబారక్‌నగర్‌కు చెందిన 45 ఎకరాల భూమిని ఏకశిల వెంచర్స్ 1990 లో అమ్మగా అందులో నుంచి 10 శాతం గ్రామం కోసం భూమిని వదిలి వేయటం జరిగిందన్నారు. ఆ 10 శాతం రెండెకరాల 20 గుంటల భూమిని ప్రస్తుతం కబ్జా చేసి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారు. అక్కడ గ్రామానికి చెందిన బర్ల మంద కోసం ఉపయోగించుకుంటున్నామన్నారు. పశువుల తొట్టి, బోరుబావి తీసివేసి, గ్రామం కోసం వదిలేసిన స్థలంలో ప్లాట్లు వేసి అమ్మాలని చూస్తున్నారన్నారు. ఆ స్థలంలో ప్రభుత్వ పాఠశాల, గ్రామానికి వీడీసీ భవనం కట్టాలని ఆలోచనలో ఉన్నామన్నారు. మా స్థలంలో ప్లాట్లు ఎలా పెడతారని, ఈ విషయం గ్రామానికి చెందిన 18 డివిజన్ సభ్యులను వెళ్లి అడగగా, ఇది మా స్థలం మేము ఏమైనా చేస్తామని మాపై దౌర్జన్యం చేయటం జరిగిందన్నారు. అక్కడ ప్లాట్లు కొన్న చాలా మంది పార్కు ఉంటుందని ఉద్దేశ్యంతో కొనడం జరిగిందని అందరిని మభ్యపెట్టి ఆ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్న వారిలో శ్రీనివాస్, రవి, చిన్నమల్లేష్, ఆనంద్, సందీప్, అభిలాష్, ప్రసాద్, సుమన్, వెంకటేష్ ఉన్నారు.

# కల్లెడ చిన్నారులకు అండగా సత్యసాయి సేవా సమితి

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన పోయిన ముగ్గురు చిన్నారుల దుస్థితి ప్రతి ఒక్కరి హృదయాలను కలిచివేసింది. బుధవారం ఈ విషాద ఘటనపై స్పందించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి జగిత్యాల వారు మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తూ ఆ చిన్నారులకు భరోసా కల్పించింది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు వెంటనే కల్లెడ గ్రామానికి చేరుకొని పిల్లల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ మాజీ సర్పంచ్ గంగాధర్‌ను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకున్న అనంతరం, ప్రస్తుతం వృద్ధులైన అమ్మమ్మ, తాతయ్య పిల్లలను చూసుకుంటున్నారని తెలుసుకున్నారు. ఈ పరిస్థితిని గమనించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వెంటనే స్పందించి, భక్తుల సహకారంతో తక్షణ సాయం అందించింది. ఒక నెలకు సరిపడే 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, పిల్లలకు అవసరమైన స్నాక్స్, దుప్పట్లు అందజేశారు. అంతేకాకుండా పిల్లల చదువు బాధ్యతను కూడా సంస్థ స్వీకరిస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే భక్తుల సహకారంతో సమకూరిన సుమారు రూ.35 వేల మొత్తాన్ని పిల్లల పేరున బ్యాంకు ఖాతా తెరిచి ఎఫ్‌డీ రూపంలో భద్రపరచనున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, ఉత్తూరి గంగాధర్, ఠాకూర్ నారాయణ్ సింగ్, పిప్పరి రాజేందర్, వంగల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సంఘటన మరోసారి సమాజంలో మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వేణుగోపాల్ రెడ్డి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాలలోని జిల్లా కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశాన్ని బుధవారం క్షేత్రస్థాయి సంఘటన మంత్రి గుమ్ముల సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. జగిత్యాల విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ గడ్డం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అర్చక మందిర పురోహిత సహ ప్రముక్ గా శివనాత్రి చిరంజీవి, నగర సహ కార్యదర్శిగా గడ్డం మృదుల రెడ్డి, నగర ఉపాధ్యక్షురాలుగా వరికోటి శైలజని నియమించడం జరిగిందని గుమ్ముల సత్యం తెలిపారు. ఈ సమావేశంలో విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్, జిల్లా అధ్యక్షుడు బోయని పద్మాకర్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహా కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, కార్యదర్శి భూమేష్, వడ్లగట్ట పరందాం, ఏలిగందుల రాజేంద్రప్రసాద్ ,దుర్గం కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** పౌరులకు సంక్రమించాల్సిన హక్కుల పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని తహసిల్దార్ బిఎస్ఎస్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక పేట గ్రామంలో బుధవారం రెవెన్యూ అధికారులు నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో తహసిల్దార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్ ఐ సామల రమేష్,గ్రామ పాలన అధికారి కె. శ్రీధర్,పంచాయతీ కార్యదర్శి యమ్.సరిత,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పెద్దులు,సి. ఆర్. పి రవీందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య: ఎంఇఒ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వారికి నాణ్యమైన విద్యను అందించడం ప్రతి ఉపాధ్యాయుని బాధ్యత అని ఎడపల్లి ఎంఈఓ శివలంగం గాలప్ప అన్నారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో స్టేట్ టీచర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఉపాధ్యాయ సంఘాలు చొరవ చూపాలని కోరారు. విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి స్టేట్ టీచర్స్ యూనియన్ కృషి చేయాలని, విద్యా రంగ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన హామీనిచ్చారు. సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యూసుప్, ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖదీర్, ఎస్‌టియు మండల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫోరం ఎన్నికపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సర్పంచ్ల ఫోరం ఎన్నికలలో పాల్గొని తనకు సంబంధమే లేదంటూ రత్నాపూర్ సర్పంచ్ రాజేందర్ చేసిన ఆరోపణలలో వాస్తవమే లేదని ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన పాతదామరాజ్ పల్లి సర్పంచ్ రోండ్ల రాజేశ్వరి రాజారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాలతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని గ్రామాల సర్పంచుల మద్దతు ఫోరం అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారని, పాల్గొన్న సదరు సర్పంచ్ తనకు సంబంధం లేదంటూ ప్రకటనలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తీర్మానంలో సంతకం కూడా చేశారని ఇప్పుడు ఇలాంటి ఆరోపణలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కాగా మండల సర్పంచ్ల ఫోరం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల పోరం గా ఎవరికి వారే యమునా తీరి అనే విధంగా ఉండడం దానికి తోడు కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ ఇలాంటి ఆరోపణ చేయడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## రైతులకు మేలు చేసేది బిజెపి ప్రభుత్వమే

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** రైతులకు సేవ చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం బిజెపి ప్రభుత్వమేనని వేంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా వేంపల్లి గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రైతుల శ్రేయస్సు కోసం కిసాన్ సమ్మాన్ నిధులను 6000 నుండి 10000 వరకు పెంచి రైతులకు అందించేలా నిర్ణయం తీసుకోవడం శుభసూచకమని దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైతుల శ్రేయస్సు కోరే మహోన్నత వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు వేముల నరేష్, బిజెపి నాయకులు మిట్టపల్లి దివాకర్ రెడ్డి, రాజేందర్, రాజు, రాజశేఖర్ ,తదితరులున్నారు.

## సర్పంచే బడిపంతులమ్మగా మారి



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** సంగెం శ్రీరాంపూర్ గ్రామాభివృద్ధి తన ప్రధాన లక్ష్యంగా ముందుకు వచ్చి సర్పంచ్ గా గెలుపొందిన పాతకాల మానస కిరణ్ ప్రజల మనసులను ఇట్టే గెలుచుకుంటుంది. బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ మానస బడిపంతులమ్మగా మారి లెక్కలను బోధించి విద్యార్థులకు విద్యను అందించి విద్యార్థుల, గ్రామ ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. చదువుకున్న విద్యావంతురాలిగా సర్పంచ్ గా గెలిచి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వారంలో ఒకరోజు విద్యను బోధించేందుకు ముందుకు రావడం గ్రామస్తులను ఎంతో సంతోషాన్నిచ్చింది. సర్పంచ్ అంటే గ్రామాభివృద్ధి తోపాటు, విద్యార్థులకు విద్యను కూడా అందించడం చూస్తే గ్రామంలో మరెన్నో మార్పులు వస్తాయని గ్రామస్తులు ఆశా వ్యక్తం చేశారు. గ్రామంలో గుడి బడి అభివృద్ధి చెందుతేనే గ్రామం అభివృద్ధి దిశగా పని చేస్తుందని సర్పంచ్ మానస నిరూపించారని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## చలో కొండగట్టు పర్యటన

ప్రజాపక్షం/కాగజ్ నగర్:జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టనున్న కొండ గట్టు పర్యటనను విజయవంతం చేయాలని జనసేన నాయకులు కోరారు. బుధవారం కాగజ్ నగర్ పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో చలో కొండగట్టు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండగట్టు అంజన్న సన్నిధిలో రూ. 35.19 కోట్లతో నిర్మించనున్న 96 సత్రం గదుల పనులకు పవన్ కళ్యాణ్ భూమిపూజ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు రామ్ తాళ్లూరి, సాగర్, శంకర్ గౌడ్, మహేందర్ రెడ్డి, మంథని నియోజకవర్గ ఇంఛార్జి మాయ రమేష్, స్థానిక నాయకులు ప్రవీణ్, వినేష్ రెడ్డి, సాయి, రాజేష్, బాలేష్, సాయి చరణ్, అనిల్, చందు, లడ్డు, సాయికిరణ్, అరుణ్, పండు, గణేష్, పెరుగు మనీష్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాపక్షం/కెరమెరి:ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు అన్నారు. బుధవారం కెరమెరి మండల కేంద్రంలో కిరాణా అసోసియేషన్, ప్రముఖ వ్యాపారస్థులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పెందోర్ ఆనందరావు, ఉప సర్పంచ్ వాగ్మరే శ్రీకాంత్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ పరస్పర సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్థులు యూసుఫ్, బుషేందర్, రామారావు, ఎల్లప్ప, మధుకర్, జగన్, ఏజాజ్, పయ్యాజ్, ముస్సా, శ్రీనివాస్, శంకర్, గణేష్, రామకృష్ణ, వెంకటస్వామి, సుధాకర్, వికార్, ఫారిద్, నిషార్, తులసి, సునీల్, బాషీర్, కిరాణా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూకల రమేష్‌కు కార్పొరేషన్ పదవి ఇవ్వాలి

ప్రజాపక్షం / మందమర్రి:పిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నూకల రమేష్‌కు తగిన కార్పొరేషన్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. బుధవారం మందమర్రి పాత బస్టాండ్ వద్ద నూకల రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రమేష్ అహర్నిశలు శ్రమించారని అన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడం పార్టీ సంప్రదాయమని, పెద్దలు ఇచ్చిన మాట ప్రకారం ఆయన సమర్థతకు తగిన పదవిని కట్టబెట్టాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. అన్నదాన కార్యక్రమంలో పేదలు, కూలీలు, ప్రయాణికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయం

### గడలపల్లి సర్పంచ్ ఆత్రం శంకరమ్మ



ప్రజాపక్షం / తిర్యాణి :గ్రామాల అభివృద్ధే తన ధ్యేయమని గడలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం శంకరమ్మ అన్నారు. సమస్యల సేకరణలో భాగంగా బుధవారం ఆమె కార్పెతగూడా గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ఇబ్బందులను సర్పంచ్‌కు వివరించారు. గ్రామ మార్గంలో ఉన్న కాలువ కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని, కల్వర్ట్ స్లాబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యను వెంటనే పరిగణనలోకి తీసుకున్న ఆమె పనులను ప్రారంభించారు. ఆసిఫాబాద్ ఎంఎల్‌ఎ కోవా లక్ష్మి సహకారంతో గ్రామాభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తానని తెలిపారు. సర్పంచ్ స్పందనపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడావి గుణవంత్ రావు, ఉప సర్పంచ్ సోయం కట్టి, గ్రామపంచాయతీ కార్యదర్శి వేద్మా చంద్రశేఖర్, సిడాం పాండు, వార్డు సభ్యులు సైతం రుకుంబాయి, దాస్సు, పటేల్ కుద్మేత జైవంత్ రావు, గ్రామస్థులు, సిబ్బంది పాల్గొన్నారు

# పదవీ విరమణ కార్మికుడికి అవమానం

ప్రజాపక్షం / కాసిపేట :మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిపై పదవీ విరమణ కార్మికుడికి జరిగిన సన్మాన కార్యక్రమం తీవ్ర విమర్శలకు దారి తీసింది. 35 సంవత్సరాల పాటు సంస్థ కోసం అంకితభావంతో పనిచేసిన రాజయ్యకు కనీస ఏర్పాట్లు, వేదిక లేకుండా రోడ్డుపైనే సన్మానం చేయడంపై తోటి కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన ఈ ఘటనలో గని అధికారులు, గుర్తింపు సంఘం నాయకుల తీరుపై వారు మండిపడ్డారు. ఇంతకాలం సంస్థ కోసం పనిచేసిన కార్మికుడికి ఇచ్చే గౌరవం ఇదేనా అని నిలదీశారు. గనిలో ఉన్న పాత వేదికను కూల్చివేసి నూతన నిర్మాణం ప్రారంభించినప్పటికీ, వాస్తు సరిగా లేదని మందమర్రి ఏరియా జిఎం పనులను నిలిపివేశారని గని మేనేజర్ తెలిపారు.

సన్మాన కార్యక్రమం ఉన్న విషయం తెలిసినా కనీసం తాత్కాలిక వేదిక ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని కార్మికులు ఆరోపించారు. ఇంటి వద్దనే సన్మానం చేసుకుంటే గౌరవంగా ఉండేదని, గనికి పిలిచి రోడ్డుపై నిలబెట్టడం అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొందే కార్మికులకు కనీస గౌరవం, మర్యాద ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కోల్ ఇండియా స్థాయిలో రాణించి సంస్థకు పేరు తేవాలి

### శ్రీరాంపూర్ ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్




ప్రజాపక్షం / శ్రీరాంపూర్:ఇక్కడ ప్రదర్శించిన నైపుణ్యాన్ని కోల్ ఇండియా స్థాయి పోటీల్లోనూ కొనసాగించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కోరారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియా శాంతి మైదానంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, త్రోబాల్, స్విమ్మింగ్ క్రీడా పోటీల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విజేతలకు ట్రోఫీలు, పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల ముఖ్యమని అన్నారు. ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా నిరంతర సాధనతో విజయం సాధించాలని సూచించారు. క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, డిజిఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ సృజన్ పాల్, స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్, జాన్ వెస్లీ, పర్సా శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, సిహెచ్ రమేష్, నరసయ్య, శ్రీనివాస్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల కార్పొరేషన్‌లో ఎగిరేది కాషాయ జెండానే

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



ప్రజాపక్షం / మంచిర్యాల:మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా గెలిచేది బిజెపి మాత్రమేనని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కార్పొరేషన్‌లో సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని విమర్శించారు. కార్పొరేషన్‌గా ఏర్పడినప్పటికీ శాశ్వత డంపింగ్ యార్డ్ లేక వార్డుల్లో చెత్త పేరుకుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ఇప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌ను బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, పబ్బతినేని కమలాకర్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, బొడ్డు రఘునందన్, వైద్య శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## నేరాల నియంత్రణకు కృషి



ప్రజాపక్షం/నిజాంసాగర్:పోలీసులు నేరాల నియంత్రణకు కృషిచేయాలని బాన్సువాడ డీఎస్పీ బి.విఠల్‌రెడ్డి స్థానిక పోలీసులకు సూచించారు. ఆయన బుధవారం నిజాంసాగర్ పోలీస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పక్కాగా పాటించాలని, అదేవిధంగా మండలంలో క్రైం రేటు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మండలకేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారస్థులకు తెలియజేయాలన్నారు. ప్రజల ప్రోత్సాహంతో మండలంలో నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరస్థ/ల కదలికలను అనునిత్యం గమనించాలని సిబ్బందికి సూచించారు.

## కాంగ్రెస్ నుంచి జాకీర్ ఉస్మాన్ సస్పెన్షన్

ప్రజాపక్షం / రెబ్బెన:రెబ్బెన గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ నాయకుడు జాకీర్ ఉస్మాన్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ తెలిపారు. రెబ్బెనలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జాకీర్ ఉస్మాన్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థికి పనిచేశారని, అందుకే క్రమశిక్షణ నిబంధనల ప్రకారం ఆయనను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి నష్టం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కాసిపేట గనిలో రాజయ్యకు ఘన సన్మానం




ప్రజాపక్షం /కాసిపేట:మందమర్రి ఏరియా కాసిపేట 1వ గనిలో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన కసిరబోయిన రాజయ్యను బుధవారం ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ సతీష్ ఆయనకు పూలమాలలు, శాలువా వేసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ రాజయ్య 35 సంవత్సరాలు సింగరేణిలో సుదీర్ఘ సేవలు అందించి, క్రమశిక్షణతో, తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలిగి అందరి మన్ననలు పొందారని అన్నారు. ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందడం తప్పనిసరి అని పేర్కొన్నారు. రాజయ్య శేష జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నిఖిల్, అండర్ మేనేజర్ సుమన్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషన్, హిమాలయ, పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మీ నారాయణ, బన్న లక్ష్మణ్ దాస్, బైరి శంకర్, అబ్దుల్, రాజేందర్, ఆడెపు రవీందర్, రంజిత్, సమద్, శ్రీనివాస్, నాగరాజ్ పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాపక్షం / తిర్యాణి :తిర్యాణి మండలంలోని ఉల్లిపిట్ట దోర్లి, దంతన్‌పల్లి గ్రామాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. బుధవారం ఆయా గ్రామాల్లోని 414 గొర్రెలు, 357 మేకలకు పశువైద్యాధికారులు మందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లిపిట్ట దోర్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం నాగూబాయి, ఉప సర్పంచ్ బోరకుంట యువరాజ్, మండల పశువైద్యాధికారి సాగర్, సిబ్బందిసురేష్,మనోహర్,రాకేష్,సంతోష్,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మైనార్టీలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది

### జిల్లా మైనారిటీ అధికారి రాజేశ్వరి

**ప్రజాపక్షం/లక్సెట్టిపేట:**మైనార్టీలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని జిల్లా మైనారిటీ అధికారి రాజేశ్వరి అన్నారు. బుధవారం పట్టణంలోని సిఎస్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనార్టీల కోసం ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తోందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, క్రైస్తవులు, సిఎస్ఐ కమిటీ సభ్యులు విజయ్ కుమార్, పాల్, జీవరత్నం, ప్రశాంత్, సుమన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు:ఎస్ఐ

**ప్రజాపక్షం / పెంచికలపేట్:**నూతన సంవత్సర వేడుకల పేరుతో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పెంచికలపేట్ ఎస్ఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆయన స్థానిక ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. రోడ్ల మీద మద్యం సేవించినా, మద్యం తాగి వాహనాలు నడిపినా, ఇతరులను రెచ్చగొట్టేలా అనుచిత వ్యాఖ్యలు చేసినా ఉపేక్షించేది లేదన్నారు. డిసెంబర్ 31 రాత్రి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముఖ్య కూడళ్లలో వాహనాల తనిఖీ, పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.

## సొంత ఖర్చులతో ఆలయ పరిసరాలు పరిశుభ్రం

**ప్రజాపక్షం/బైంసా :**బైంసా పట్టణంలో నిరోకడు హనుమాన్,బాలాజీ మందిర్ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేయించారు. బుధవారం పట్టణానికి చెందిన బిజెపి నాయకులు కాసరోల్ల ప్రవీణ్ తన సొంత ఖర్చులతో పరిసర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించారు.అలాగే పరిసర ప్రాంతం చదును చేయించడం జరిగింది.ఈ సందర్భంగా పులువురు భక్తులు ప్రవీణ్ ను అభినందించారు.

## గ్రామ సమస్యలు పరిష్కారానికి సహకరించండి

**ప్రజాపక్షం/నేరడిగొండ:**మండలంలోని మారుమూల గ్రామ పంచాయతీ పిచరా పరిధిలో నెలకొని ఉన్న సమస్యల పరిస్కారానికి గ్రామ అభివృద్ధికి సహకరించాలని బుధవారం సర్పంచ్ బైరి లింగవ్వ,బైరి రాజేందర్,గ్రామస్తులతో కలిసి మండల అభివృద్ధి అధికారి,తహసిల్దార్,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఎన్నికైన సందర్భంగా గ్రామ సమస్యలను అధికారులకు విన్నవించడం జరిగిందని అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామజిక కార్యకర్త సబ్లె సంతోష్,గ్రామస్తులుపాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పి




**ప్రజాపక్షం/బైంసా:**బైంసా ఎస్పి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 9 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి,ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధిఆకరులతో ఫోన్ ద్వారా మాట్లాడి,బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు.సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీటీం' పాత్ర :**
ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీటీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు.కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది.ప్రజలు''నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా,బైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడంపై ఎస్పి చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష..**
ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి,ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## నిర్మల్ పోలీస్ ఐటీ,టెక్ టీం సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ జిల్లా పోలీసు శాఖలో ఐటీ కోర్ టెక్ టీం విభాగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం లభించింది.తమ విధుల్లో అత్యుత్తమ నైపుణ్యం,అంకితభావాన్ని ప్రదర్శించిన డి.రామకృష్ణ,అజీజ్,రాజేశ్వర్,మహేందర్‌లు హైదరాబాద్‌లో అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏ.డి.జీ) వి.వి.శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా వారు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ఆధునిక పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర కీలకమని పేర్కొన్నారు.ముఖ్యంగా సైబర్ నేరాల నియంత్రణ,డిజిటల్ పర్యవేక్షణ,డేటా నిర్వహణ,పోలీసు శాఖకు అవసరమైన సాంకేతిక మద్దతు అందించడంలో ఈ సిబ్బంది పోషించిన పాత్ర అభినందనీయమని కొనియాడారు.వారి కృషి వల్ల జిల్లా పోలీసు శాఖకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు రావడమే కాకుండా,ప్రజలకు మరింత పారదర్శకమైన,మెరుగైన సేవలు అందించడానికి అవకాశం కలిగిందని ఆమె తెలిపారు.సిబ్బందిని అభినందిస్తూ,భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహం,అంకితభావంతో పనిచేసి జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎస్పిఆకాంక్షించారు.రాబోయే రోజుల్లో సాంకేతిక సవాళ్లను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని,ఇంకా మరెన్నో ఉన్నత స్థాయి గుర్తింపులు సాధించాలని వారిని ప్రోత్సహించారు.

## ఎఎస్పి రాజేష్ మీనాకు ఘన వీడ్కోలు




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ ఎఎస్పిగా విధులు నిర్వర్తించి,బదిలీపై వెళ్తున్న రాజేష్ మీనా ఐపిఎస్‌కు జిల్లా పో లీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది.జిల్లా ఎస్పి డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా పో లీసు నూతన క్వార్టర్స్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.బైంసా ఎఎస్పిగా బాధ్యతలు చేపట్టనున్న రాజేష్ మీనాను జిల్లా ఎస్పి,ఇతర అధికారులు ఘనంగా త్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పిమాట్లాడు తూ, రాజేష్ మీనా నిర్మల్ ఎఎస్పిగా అత్యంత నిబద్ధతతో,క్రమశిక్షణతో విధులు నిర్వహించారని కొనియాడారు.ప్రజలతో సాన్నిహిత్యంగా ఉంటూ సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ అభినందనీయమని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సహంతో పని చేస్తూ పోలీసు శాఖకు మరింత గౌరవం,మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.సన్మాన గ్రహీత రాజేష్ మీనా ఐపీఎస్ మాట్లాడుతూ,జిల్లా ఎస్పిమార్గదర్శనంలో పనిచేయడం తనకు ఎంతో గర్వంగా ఉందని,ఆమె వద్ద నుంచి వృత్తిపరమైన ఎన్నో విలువైన విషయాలను నేర్చుకున్నానని తెలిపారు.నిర్మల్‌లో గడించిన అనుభవం తన తదుపరి బాధ్యతల్లో ఎంతో ఉపయోగపడుతుందని,మరింత శ్రద్ధతో ప్రజలకు సేవ చే స్తానని ఆయన పేర్కొన్నారు.ఈ వీడ్కోలు సమావేశంలో నూతన ఎఎస్పి సాయి కిరణ్,జిల్లాలోని ఇన్స్‌పెక్టర్లు, ఆర్.ఐలు,ఎస్.ఐలు,ఆర్,ఎస్.ఐలు పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలోపాల్గొనిరాజేష్‌మీనాకు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో ఆమ్ ఆద్మీ పార్టీ

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**రాబోయే స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) కీలక పాత్ర పోషించబోతోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ ప్రకటించారు.బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,నిర్మల్ జిల్లాలోని మూడు ప్రధాన మున్సిపాలిటీలైన నిర్మల్,బైంసా,ఖానాపూర్లలోని అన్ని వార్డుల నుండి తమ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని స్పష్టం చేశారు.సామాన్యుడి రాజ్యస్థాపనే లక్ష్యంగా నిర్మల్ జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీ వేగంగా పుంజుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మురికివాడల సమగ్ర అభివృద్ధి,మెరుగైన విద్య,వైద్యం,అవినీతి రహిత పాలనే అజెండాగా తాము ప్రజల ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు.ఢిల్లీ పంజాబ్ రాష్ట్రాల్లో అమలు అవుతున్న ''కేజ్రీవాల్ మోడల్'' పాలన తెలంగాణలో కూడా అవసరమని,ఆ మార్పు స్థానిక సంస్థల ఎన్నికల నుండే మొదలవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని,కార్యకర్తలందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.సమర్థులైన అభ్యర్థులను బరిలో నిలిపి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన వివరించారు.ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ సిహెచ్ వినోద్ కుమార్,ట్రెజరర్ అబ్దుల్ సాదిక్,జిల్లా సెక్రెటరీ వసంత్రావు,ఇమామ్ యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## పిప్రీ కాలనీ,రామ్ లీలా మైదానం, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

**ప్రజాపక్షం/బైంసా :**బైంసా పట్టణంలో ఎస్‌పిడా.జి.జనకి షర్మిల,ఆదేశాల మేరకు,బైంసా ఎఎస్‌పిరాజేష్ మీనా ఐపిఎస్ పర్యవేక్షణలో,బైంసా టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో టౌన్ సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది.సీఐ మాట్లాడుతూ తనీఖీల్లో ఆర్‌సీ,డ్రైవింగ్ లైసెన్స్,నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు తీసుకుని,మొత్తం 86 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.వీటిలో 80 ద్విచక్ర వాహనాలు,4ఆటోలు,2 కార్లు ఉన్నాయి.అదేవిధంగా ప్రజలకు సైబర్ నేరాలు,డిజిటల్ మోసాలు,ట్రాఫిక్ నిబంధనలు,మహిళా భద్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించబడింది.ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి,చట్టాలను పాటిస్తూ,భద్రమైన సమాజ నిర్మాణానికి భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా బైంసా టౌన్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ జుబేర్,ఎస్ఐ శ్రీనివాస్లతో పాటు మొత్తం 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ హయాంలోనే రైతులకు మేలు

**ప్రజాపక్షం/బైంసా:**దేశ ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో రైతులకు మేలు జరుగుతుందని బిజెపి బైంసా మండల అధ్యక్షురాలు దేగాం గ్రామ సర్పంచ్ సిరం సుష్మరెడ్డి అన్నారు.బుధవారం దేగాం గ్రామంలో ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధిని సంవత్సరానికి 10 వేల రూపాయలు పెంచిన సందర్భంగా మోదీ చిత్రపట్టానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా మాట్లాడారు.రైతులకు సబ్సిడీ పై ఎరువులు ఇవ్వడంతో పాటు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు.ఆదే బాటలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పని చేస్తూ,విద్య,వైద్యం,సాగు నీరు ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివాజీ,నాయకులు చంద్రకాంత్‌పటేల్,లింగన్న,పాతర్ల నరేష్,మాజీ ఉపసర్పంచ్ ఎల్లప్ప,భోజరాం పటేల్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమా కోరేగావ్‌కు తరలి వెళ్లిన భీమ్ సేన యూత్ సభ్యులు

**ప్రజాపక్షం/ముధోల్:**మండల కేంద్రమైన ముధోల్ కు యశ్వంత్ నగర్ కు చెందిన భీమ్ సేన యూత్ సభ్యులు మహారాష్ట్రలోని పూణే పట్టణానికి సమీపాన ఉన్న భీమా కోరేగావ్ ను దర్శించి అమరులైన మహార్ సైనికులను అభివాదం చేయడానికి ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు.అంతకుముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భీమ్ సైనిక్ యూత్ సభ్యులు సోన్ కాంబ్లె క్రాంతి,సోన్ కాంబ్లె జయంత్ కుమార్,సోన్ కాంబ్లె కార్తీక్,సోన్ కాంబ్లె ఆకాష్,సోన్ కాంబ్లె సాయికిరణ్,సోన్ కాంబ్లెరాజ్ కుమార్,చంద్రశేఖర్,సోన్ కాంబ్లె సాయి సాయినాథ్,సోన్ కాంబ్లె అజయ్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కి ఎంపికైన విద్యార్థులు



**ప్రజాపక్షం/ఖానాపూర్:**నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 29,30న నిర్వహించిన జిల్లా స్థాయి సెన్స్ ఫెయిర్ అండ్ ఇన్స్పైర్ లో ఖానాపూర్ నియోజకవర్గ కడెం మండలంలోని లింగాపూర్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రతిభ చూపించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటరమణ తెలిపారు.ముగ్గురు విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఇన్స్పైర్ విభాగంలో వి.వెంకటకృష్ణ గౌడ్,సైన్స్ ఫెయిర్ లో వేస్ట్ మేనేజ్మెంట్,ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయం విభాగంలో బి.రామ్ చరణ్,గ్రీన్ ఎనర్జీ విభాగంలో జి.హర్ష మహేంద్రలు జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా డిఇఒ భోజన్న,ఆర్జేడీ సత్యనారాయణ చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.అనంతరం గైడ్ శ్రీదేవిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అభినందించారు.